లక్ష మంది రైతులకు ప్రయోజనం



రైతు రుణమాఫీ పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదలయ్యాయి. గతంలో చెప్పినట్లుగానే నిర్ణీత వ్యవధిలో తీసుకున్న అప్పు, వడ్డీ మొత్తం కలిపి కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ మొత్తాన్ని లబ్ధిదారుల రుణ ఖాతాలకు నగదు బదిలీ పద్ధతిలో జమ చేస్తామని తెలిపింది.

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 16: అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రుణమాఫీ పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదలయ్యాయి. గతంలో చెప్పినట్లుగానే నిర్ణీత వ్యవధిలో తీసుకున్న అప్పు, వడ్డీ మొత్తం కలిపి కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ మొత్తాన్ని లబ్ధిదారుల రుణ ఖాతాలకు నగదు బదిలీ పద్ధతిలో జమ చేస్తామని పేర్కొంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)లో అప్పు తీసుకున్న రైతుల రుణమాఫీ మొత్తాన్ని డీసీసీబీ (జిల్లా సహకార కేంద్ర బ్యాంకు) ఖాతాల్లో జమ చేస్తామని తెలిపింది.

2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 నాటికి రైతుల పేరిట ఉన్న బకాయిలను మాఫీ చేస్తామని ప్రకటించింది. కు టుంబ సభ్యుల నిర్ధారణకు ఆహార భద్రత (పీడీఎస్) కార్డును పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, వాటి శాఖల్లో తీసుకున్న స్వల్పకాలిక పంట రుణాలను మాఫీ చేయనున్నట్లు తెలిపింది. రుణమాఫీ మొత్తాన్ని ఆధారంగా చేసుకొని ఆరోహణ క్రమంలో (తక్కువ నుంచి ఎక్కువ) మాఫీ చేస్తామని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ మినహాయింపులను రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న డేటా మేరకు పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు రుణమాఫీ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై జీవో ఆర్టీ నంబరు 567ను రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు సోమవారం జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎంత మంది రైతులు వివిధ బ్యాంకుల్లో రూ. 2 లక్షలలోపు పంట రుణాలు తీసుకున్నారు.

అంతకంటే ఎక్కువ ఎంత మంది తీసుకున్నారనే సమా చారాన్ని లీడ్ బ్యాంకు అధికారులు శాఖల వారీగా బ్యాంకర్ల నుంచి సేకరి స్తున్నారు. వీలైనంత త్వర లో గ్రామాల వారీగా రుణమాఫీకి అర్హత పొందిన వారి జాబితాలను తయారు చేయనున్నారు. జిల్లాలో యేటా సుమారు 4.5 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1.38 లక్షల మంది రైతులు ఉన్నారు. ప్రభుత్వం వీరికి పలు బ్యాంకుల నుంచి సుమారు రూ. 2500 కోట్ల వరకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసింది. రుణమాఫీలో జిల్లా లోని సుమారు లక్షమంది రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.

ఒక కుటుంబానికి..

ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఒక కుటుంబానికి రూ. 2 లక్షల రుణమాఫీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబాన్ని నిర్ధారించేందుకు రేషనుకార్డును ప్రామాణికంగా తీసుకొనున్నారు. ఈ నేపథ్యంలో రైతు కుటుంబాన్ని ఏ విధంగా నిర్ధారిస్తారనే దానిపై సందిగ్ధం నెలకొంది. ముఖ్యంగా గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు నిలిపివేసింది. ఈ కాలంలో వివాహాలు చేసుకొని వేర్వేరుగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న సన్న, చిన్నకారు కుటుంబాలకు చెందిన రైతుల మ్యాపింగ్ ఏ విధంగా చేస్తారనే దానిపై ఆందోళన చెందుతున్నారు. మొదట కుటుంబంలోని మహిళల పేరుమీద తీసుకు న్న రుణాలను మాఫీ చేసి మిగిలిన రుణాలను దామాషా పద్ధతిలో మాఫీ చేయనున్నారు. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీ ణ బ్యాంకులు, డీసీసీబీల నుంచి తీసుకున్న రుణాలకు మాఫీ వర్తిస్తుం ది. డిసెంబరు12, 2018 నుంచి డిసెంబరు 9, 2023 వరకు ఉన్న బకా యిలకు మాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 అసెంబ్లీ ఎన్నికల అనంతరం మాఫీ చేయనున్నట్లు ప్రకటించడంతో రైతులు రుణాలు చెల్లించలేదు. దీంతో వడ్డీలకు వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. 2023లో విడతల వారీగా రుణమాఫీ ప్రారంభించినప్పటికీ జిల్లాలో కొంతమందికి వర్తించలేదు. వచ్చిన సొమ్ము వడ్డీలకే సరిపోయిందని రైతులు చెబుతున్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం



కుమరం భీం ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలుతున్న అధికారులు

ఆసిఫాబాద్, జూలై 16: జిల్లా వ్యాప్తంగా మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), దహెగాం, బెజ్జూరు, చింతలమానేపల్లి, కెరమెరి, వాంకిడి మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. జిల్లాలో గడిచిన 24 గంటల్లో 8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఆసిఫాబాద్‌లో 3.4, సిర్పూర్(టి)లో 3, కౌటాలలో 1.6, తిర్యాణిలో 1.4., కాగజ్‌నగర్‌లో 1, రెబ్బెనలో 0.8, దహెగాంలో 0.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కుమరం భీం ప్రాజెక్టులోకి 642 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు రెండు గేట్లు పైకి ఎత్తి 652 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో మంగళవారం వర్షం కురిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి అర గంట పాటు వర్షం పడడంతో పలు కాలనీలోని అంతర్గత రోడ్లు బురదమయంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బెజ్జూరు, జూలై 16: గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీలను గుర్తించి సర్టిఫికేట్ అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో మంగళవారం బెజ్జూరు మండల కేంద్రంలో ఆర్ఎంపీ సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీలు ఇబ్రహీం, భాస్కర్, సురేందర్, శివ విశ్వాస్, బాబాజీ, సత్యనారాయణ, నాయకులు శ్రీవర్ధన్, జావీద్ అలీ, నరేందర్‌గౌడ్, హకీం, షౌకత్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి): ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడంతో పాటు జీవో విడుదల చేయడం పట్ల సిర్పూర్(టి) మండల కేంద్రం లోని ఆర్ఎంపీ, పీఎంపీలు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీలు దాస్, అబ్రర్, లక్ష్మణ్, అజ్జు, షకీర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

ఆసిఫాబాద్, జూలై 16: ఎన్‌హెచ్ఎం స్కీంలో రెండో ఏఎన్ఎంగా పని చేస్తున్న వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధ వారం కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దివాకర్, చిరంజీవి, ఏఎన్ఎంలు వసంత, భూదేవి, సునీత, సంగీత, సత్తమ్మ, పరమేశ్వరి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వాంకిడి, జూన్ 16: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఈఓ రవిదాస్ అన్నారు. మండలంలోని ఇందాని గ్రామంలో మంగళవారం డ్రైడే న్విహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండాముందస్తు చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవవాలని అవగాహన కల్పించారు. పలువురికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది సుచరిత, కాంత, చంద్రకళ, గంగుబాయి, కమల తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: మండం కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొన సాగుతున్నాయి. ఆయా పంచాయతీల్లో నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో మంగళ, శుక్రవారల్లో డ్రై డేను కార్యక్ర మాన్ని చేపడుతున్నారు. మంగళ వారం మోడి, ఝరి గ్రామల్లో పనులను ఎంపీడీవో అంజద్‌పా షా పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శులు ధర్మయ్య, వాజిద్ ఉన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

సిర్పూర్(టి), జూలై 16: మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో మంగళవారం నాబార్డు అధికారి అంజన్న రైతులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కిసాన్ ఏటీఎం కార్డు పొందాలని, పీఎంవై కింద 20 నుంచి 70 సంవత్సరాల రైతులు దరఖాస్తు చేసుకుంటే వారికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని చెప్పారు. ఏడాదికి రూ.437 చెల్లించిన వారికి రెండు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. ఆయన వెంట సీఈఓ రాకేష్, రిటైర్డ్ సీఈఓ హనుమంతు, సిబ్బంది సురేష్, రైతులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

- అంగన్‌వాడీల బలోపేతానికి చర్యలు
- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, జూలై 16: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలోని మోతుగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం, ఆర్ఆర్ కాలనీ, అప్పపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అనుకూలతలను పరిశీలించామని తెలిపారు. అవసరమైన మరమ్మతులు, మూత్రశాలల ఏర్పాటు, పెయింటింగ్ , ఆట వస్తువులను సమకూర్చడం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలలో భద్రత గల వాతావరణంలో సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 11 అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరించనున్నామని చెప్పారు. 250 కేంద్రాలలో మూత్రశాలలు, 60 కేంద్రాలలో నీటి కనెక్షన్‌లు ఇవ్వ నున్నామని వివరించారు. ఆయన వెంట జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, జిల్లా స్వయం సహాయక సంఘాల ఏపీడీ రామకృష్ణ, ఆసిఫాబాద్ శిశు అభివృద్ధి అధికారి సాదియా, అసిస్టెంట్ ఇంజనీర్ శశిధర్ పాల్గొన్నారు.

● మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్: మహిళలు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఆసిఫాబాద్ మండలం అప్పల్లి ఆర్ఆర్ కాలనీలో మహిళా వక్తి పథకంలో మంగళవారం ఎంటర్‌ప్రైజేస్ విభాగంలో గుర్తించిన యూనిట్ లబ్ధిదారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాల న్నారు. ఇందులో స్త్రీ నిధి, బ్యాంక్ ద్వారా డైరీ, పెరటి కోళ్లు, మదర్ ఈట్, సోలార్ కుసుమ్ యూనిట్, న్యూ ఎంటర్‌ప్రైజెస్, కిరాణం, గిర్ని పలు అంశాలపై చర్చించి యూనిట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. అలాగే మిగితా యూనిట్ల వారికి రెండు మూడు రోజుల్లో అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అర్హత గల లబ్ధిదారులు రుణ సదుపాయాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఎదగుదలే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, ఏపీఎం శ్రీనివాస్, స్త్రీ నిధి ఆర్ఎం శ్రీనివాస్, మేనేజర్ హోక్కు, సీసీలు సురేందర్, హనుమంతు, శంకర్, వీవోఏ కవిత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న భక్తులు



కెరమెరిలో పీరీలను ఊరేగిస్తున్న గ్రామస్థులు

వాంకిడి, జూలై 16: మండలంలో మొహర్రం సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఖమాన గ్రామంలో పీరీల బంగ్లాలు ఏర్పాటు చేసి పీరీలను ప్రతిష్ఠించారు. మంగళవారం భాజాభజంత్రీలతో నృత్యాలు చేస్తూ పీరీలను ఊరేగించారు.

కెరమెరి: మండల కేంద్రంతో పాటు రింగన్‌ఘాట్ గ్రామాల్లో కొలవైన పీరీలను గ్రామస్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కెరమెరిలో పీరీలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

జైనూర్: మండలంలోని పవర్‌గూడ, ఉషేగాం, జైనూర్, బాలాజీ నగర్ తదితర గ్రామాల్లో మొహరం సంబరాలు కొనసాగుతున్నాయి. ఆయా కార్యక్రమాల్లో గ్రామ పటేల్ అనక మారుతి, అనక రాంజీ, మహాజన్ గేడాం మారు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలో మొహర్రం వేడుకలు నిర్వహించారు. చాకలివాడ గల పీరీల బంగ్లా వద్ద అన్ని మతాలకు అతీతంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పలు వీధుల గుండా పీరీలను ఊరేగింపు నిర్వహించారు.

బొగ్గు బ్లాకుల వేలం వద్దు

- సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు



సమావేశంలో మాట్లాడుతున్న మందా నర్సింహారావు

శ్రీరాంపూర్, జూలై 16: సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులను వేలం వేయవద్దని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు అన్నారు. స్థానికంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ద్వారా పన్నులు, ఇతర రూపేణా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష కోట్ల రూపేణా పొందుతున్నాయన్నారు. కానీ సంస్థను ప్రైవేటీకరణ చేయాలని కుట్రలు పన్నుతున్నాయని చెప్పారు. దేశంలో తక్కువ ధరతో బొగ్గు అమ్మే సంస్థ సింగరేణి మాత్రమేనని, సింగరేణి వల్లనే దేశంలోని అన్ని రాష్ట్రాలకు బొగ్గు సరఫరా జరిగి విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. కానీ నాయకుల ఆలోచనలతో సంస్థ మూతపడే పరిస్థితి దాపురించదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలలో నామినేషన్ పద్ధతిన గనులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం సింగరేణికి సైతం నాలుగు బొగ్గు బ్లాకులు అదేమాదిరిగా ఇవ్వాలని కోరారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని నిరసిస్తూ ఈ నెల 18న హైదరాబాద్‌లో ఆందోళన చేపడుతున్నామని, కార్మికులు భారీగా తరలిరావాలని కోరారు.

● మూతపడిన సీమ్‌ను తెరిపించాలి

ఆర్‌కె 7 గనిలో మూతపడిన సీమ్‌ను తెరిపించాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు డిమాండ్ చేశారు. ఆర్‌కె 7 గనిపై మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, సింగరేణికి అనుమతులు ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. సంబంధిత అధికారులతో సింగరేణి అధికారులు మాట్లాడి వెంటనే అనుమతులు తెప్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా ఉన్న సంస్థకు అనుమతులు రాలేదంటే ఇది ఖచ్చితంగా గనిని మూసివేసే కుట్ర అని పేర్కొన్నారు. ఏఐటీయూసీ నాయకులు కార్మిక సమస్యల పరిష్కారంలో వెనకబడ్డారని ఆరోపించారు. సింగరేణితో మాట్లాడాల్సింది పోయి ఇతరులకు వినతిపత్రాలు ఇస్తూ నటిస్తున్నారని దుయ్యబట్టారు. గనిని మూసివేసి ఓసీపీ చేయాలనే ఆలోచనను మానుకొని పూర్తిస్థాయి బొగ్గును వెలికితీసేవరకు కొనసాగించాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి దూలం శ్రీనివాస్, యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఆర్‌కె 7 పిట్ కార్యదర్శి శ్రీధర్, అసిస్టెంట్ కార్యదర్శి సమ్మయ్య, నవీన్, ఇప్ప నరేష్, బానేష్, లక్ష్మణ్, అనిల్, భగవాన్ రెడ్డి, ప్రవీణ్, శంకర్ రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన విద్యుత్ ఉత్పత్తి జరగాలి



ఎస్టీపీపీలో పనులను పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్

జైపూర్, జూలై 16: రక్షణతో కూడిన విద్యుత్ ఉత్పత్తి జరగాలని సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎస్టీపీపీ యూనిట్ 2లో జరుగుతున్న క్యాపిటల్ ఓవరాలింగ్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. బాయిలర్, టర్బైన్ , జనరేటర్ ఇతర విభాగాల్లో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. క్యాపిటల్ ఓవరాలింగ్ పనుల్లో పాల్గొంటున్న ఇంజనీర్లు, ఉద్యోగుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా ప్లాంట్‌ను విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్టీపీపీ అధికారులు జేఎన్ సింగ్, శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, ఎస్టీపీపీ జీఎం కే శ్రీనివాసులు, ప్రసాద్, రమణ, మదన్‌మోహన్, సముద్రాల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

శ్రీరాంపూర్, జూలై 16 : కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బీ సంజీవరెడ్డి అన్నారు. కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఆర్‌కె 8 డిస్పెన్సరీలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, వైద్యులు లోక్‌నాథ్ రెడ్డి, మురళీధర్, సివిల్ ఇంజనీర్లు రాము, సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేగంగా బొగ్గు అందించాలి

శ్రీరాంపూర్, జూలై 16: దేశవ్యాప్తంగా బొగ్గుకు చాలా డిమాండ్ ఉందని, వినియోగదారులకు వేగంగా అందించాలని సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్ట్స్, ప్లానింగ్) జి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీని మంగళవారం ఆయన సందర్శించారు. క్వారీలోని జీవీఆర్, సాఆర్ఆర్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ఉత్పత్తి, సరఫరా రెండూ క్రమపద్ధతిలో జరగాన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఏరియా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి. సంజీవరెడ్డి, శ్రీరాంపూర్, ఇందారం ఓసీపీల ప్రాజెక్ట్ అధికారులు ఎం. శ్రీనివాస్, టి. శ్రీనివాస్, గని మేనేజర్ బ్రహ్మాజీరావు, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నారు.



వినియోగదారులతో సమన్వయానికి ప్రత్యేక సెల్

శ్రీరాంపూర్, జూలై 16: సింగరేణి బొగ్గు కొనుగోలు చేసే వినియోగదారులతో సమన్వయానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎండీ ఎన్ బలరాం అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఈ-వేలం వినియోగదారులు, వ్యాపారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బొగ్గును వినియోగిస్తున్న సుమారు 80 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని సూచనలు, సలహాలు ఇచ్చారు. వినియోగదారులకు ఎటువంటి సమాచార లోపం లేకుండా, ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నామని, అందులో సభ్యుడిగా తాను కూడా ఉంటానన్నారు. దీనివల్ల సమస్య వెంటనే పరిష్కారమవుతుందని చెప్పారు. కోల్ ఇండియాలో లేని వెసులుబాట్లను సింగరేణి వినియోగదారులకు కల్పించామన్నారు. సింగరేణి సంస్థ తాను ఏటా ఉత్పత్తి చేస్తున్న 700 లక్షల టన్నుల బొగ్గులో ఎక్కువ శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని వివరించారు. మిగిలిన బొగ్గును సిమెంట్, పేపర్, స్పాంజ్ ఐరన్, ఎరువులు, మందులు, సిరామిక్స్ తదితర కంపెనీలకు అందిస్తున్నట్లు చెప్పారు. 2007లో ఈ వేలంను ప్రారంభించి ఇప్పటి వరకు 408 లక్షల టన్నుల బొగ్గును విక్రయించామని, ఇటీవల ఏడాదికి సగటున 25 లక్షల టన్నులు అమ్ముతున్నామన్నారు. సమావేశంలో జీఎం(మార్కెటింగ్) జి దేవేందర్, అదనపు జీఎం రాజశేఖర్‌రావు, డీజీఎం రవి శ్రీవాస్తవ, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బావుల వేలం నిలిపివేయాలి



నిరసన తెలియజేస్తున్న నాయకులు

మందమర్రిటౌన్, జూలై 16: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు గనుల వేలం పాటలను నిలిపివేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మంగళవారం జీఎం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అంతకుముందు రాష్ట్రీయ రహదారి నుంచి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి సింగరేణికే గనులను కేటాయించేలా చూడాలన్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సంజయ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేలం పాటల నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జక్కబోయిన శ్రీనివాస్, పార్వతిరెడ్డి, శ్రీనివాస్,వెల్ది శ్రీనివాస్, మణిరాంసింగ్, నీరటి రాజన్న, మిట్టపల్లి కుమారస్వామి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.










SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.40,6.00,9.45
టికెట్ ధర: 175/-, 110/-, 55/-

GLOBAL CINEMAS RELEASE

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


SRI VIJAYA FILMS

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS 9030161717


ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర

SAI VUSUVAL HOUSE 9849153511/7013388396

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 3వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్: 175/-,110/-, 50/-



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తెలుగు 2D
తెలుగు 3D
హిందీ 3D

GLOBAL CINEMAS RELEASE

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 4వ వారం



PARAM JYOTHI FILMS 9848028739

100% FAMILY ENTERTAINMENT
HIT SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

SUCHIN CINEMAS 9030161717

వర్షాకాలం... జీవాలు పదిలం..

-గొర్రెలకు నీలి నాలుక, గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యుడు

భీమారం, జూలై 16: వర్షాకాలంలో గొర్రెలకు పలు వ్యాధులు సోకుతాయి. తొలకరి చినుకులు పడడంతో భూమి పచ్చికతో ఉంటుంది. దీంతో పశువులు పచ్చికను మేయాలని చూస్తాయి. తొలకరి చినుకుల వల్ల పెరి గిన గడ్డిపై క్లాస్ట్రిడీయం అనే బ్యాక్టీరియా వదిలిన విష పదార్థం ఉంటుం ది. ఈ సూక్ష్మజీవులు జీవాల పేగుల్లో చేరి అభివృద్ధి చెందడంతో వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. లేత గడ్డి కాకుండా ముదిరిన గడ్డి తినే విధంగా చూసుకుంటే వ్యాధులు రాకుండా నివారించవచ్చని పశువైద్యాధి కారులు అంటున్నారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు బెడద ఎక్కువగా ఉంటుంది. క్యూలైకోయిడ్స్ అనే దోమ కాటు వల్ల గొర్రెల్లో ఆర్బవైరస్ సంక్రమించి నీళ్ల నాలుక వ్యాధికి గురవుతాయి. ఈ వైరస్ రక్తనాళాలను నాశనం చేస్తుంది. దీంతో గొర్రెలు చనిపోతాయి. వర్షాకాలంలో పశువులు పడుకునే స్థలాల్లో పరిశుభ్రత లేకపోతే జీవాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. రైతులు తమ పశువులు ఉండే స్థలాలను పొడిగా ఉం చాలి. ఏమైనా సమస్య ఉంటే పశువైద్యాధికారిని సంప్రదించాలి.

-గాలికుంటు వ్యాధి...

ఈ వ్యాధి సోకిన గొర్రెల్లో నోరు గిట్టల మధ్యల పుండ్లు ఏర్పడతాయి. గొర్రెలు కుంటుతూ మేత మేయవు. ఈ వ్యాధి గాలి ద్వారా వ్యాపిస్తుంది. గొర్రెల్లో తీవ్రమైన జ్వరం వస్తుంది. వ్యాధి సోకిన జీవాలకు గొర్రెల మంద నుంచి వేరు చేసి చికిత్స చేయాలి. యాంటీ బయోటిక్స్, నొప్పి నివారణ మందులు వేయించాలి. నోటి పుండ్లను పొటాషియం పరమాంగనేట్ ద్రావణంతో కడిగి బోరిక్ గ్లిసరన్ ఆయిట్‌మెంట్ పూయాలి. గాలికుంటు నివారణ టీకాలను వేయించాలి. పశువైద్యులకు చూపించాలి.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



- రాకేష్‌శర్మ, మండల పశువైద్యుడు

వివిధ జీవాలకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త లపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. నీళ్ల నాలుక వ్యాధి నివారణ టీకాలను ఇప్పటికే వేశాం. వర్షాకాలంలో పచ్చిక గడ్డి విపరీతంగా పెరుగు తుంది. ఈ గడ్డిని తినే మూగ జీవాల కడుపులోకి పరాన్నజీవులు వెళ్లి చిటిక వ్యాధి ప్రబలే అవకాశం ఉంది. ఈ వ్యాధి సోకితే వెంటనే పశువైద్యాధికారిని సంప్రదించి టీకాలను వేయించాలి.

మోసం చేసిన వ్యక్తి అరెస్టు

జగిత్యాల టౌన్, జూలై 16: బట్టల షాపులో చీరెలు కొని రూ.10 వేలు ఫోన్ పే ద్వారా పంపినట్లు ఫేక్ మెస్సేజ్ చూపించి మోసం చేసిన వ్యక్తిని మంగళవారం జగిత్యాల పోలీసులు రిమాండ్‌కు తరలించారు. జగిత్యాల లోని ఓ బట్టల దుకాణంలో ఈ నెల 12న నెంబర్ ప్లేట్ లేని బైక్‌పై ఓ వ్యక్తి వచ్చి మోసానికి పాల్పడగా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం టౌన్ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసులు విద్యానగర్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. విచారణలో ఇటీవల జగిత్యాల పట్టణంలో ఫేక్ మెస్సేజ్‌తో రూ.10 వేలు మోసం చేసిన వ్యక్తిగా గుర్తించారు. నిందితుడు మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లికి చెందిన రామగిరి సురేష్‌గా గుర్తించి అతని వద్ద రూ. 5 వేల నగదుతో పాటు ఒక సెల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ వివరించారు. నిందితుడిపై ఇదివరకే నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు మంచిర్యాల జిల్లా నెన్నెల, జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసులు నమోదైనట్లు వివరించారు.

సన్మానం

కన్నెపల్లి, జూలై 16: బదిలీపై వెళ్తున్న కన్నెపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గురుస్వామిని మంగళవారం బ్యాంకు, ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అలాగే బదిలీపై కన్నెపల్లి బ్యాంకుకు వచ్చిన మేనేజర్ రమేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం అశోక్, వీవోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

కెరమెరి, జూలై 16: మండలంలోని అనార్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బలిరాం, వార్డెన్ వసంత్‌రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

షీటీం సేవలపై విద్యార్థినులకు అవగాహన

కాగజ్‌నగర్, జూలై 16: పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో మంగళవారం షీటీం సేవలపై సభ్యులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రమాదేవి, సునీత పాల్గొన్నారు.

వారసంత బురదమయం



వర్షంలో తడుస్తూ కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

దహెగాం, జూలై 16: మండల కేంద్రంలోని మంగళవారం నిర్వహించే వారసంత వర్షానికి బురదమయంగా మారింది. దీంతో కొనుగోలుదారులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పలు గ్రామాల నుంచి ప్రజలు, చిరు వ్యాపారులు వారసంతకు వచ్చారు. మధ్యాహ్నం సమయంలో ఒక్క సారిగా వర్షం కురిసింది. దీంతో కూరగాయలు, ఇతర వస్తువులు తడిసి ముద్దయ్యాయని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి వారసంతలో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

వెల్గటూర్, జూలై 16: మండలం లోని పైడిపల్లిలో గాదెనవేని మల్లయ్య ఇంటిలో మంగళవారం షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభవించింది. ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం మల్లయ్యకు ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. మల్లయ్యతో పాటు అతని చిన్న కుమారుడు గాదెనవేని సత్తయ్య, కోడలు మమత కలిసి ఒకే ఇంటిలో ఉంటున్నారు. పెద్ద కుమారుడు రమేష్ కొత్తగా ఇల్లు కట్టుకోవడం వలన వారికి సంబంధించిన వస్తువులు తండ్రి మల్లయ్య ఇంటిలోనే పెట్టాడు. మంగళవారం ఇంటిలో ఎవరి పనులకు వారు వెళ్లిన సమయంలో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. ఇంటిలో ఉన్న బట్టలకు, వడ్ల పరదాలకు మంటలు అంటుకొని ఇళ్లంతా వ్యాపించాయి. ఈ సంఘటనలో రమేష్‌కు చెందిన రూ.2 లక్షల నగదు, టీవీ, ఫ్రిజ్‌లు అగ్నికి ఆహుతయ్యాయి. చిన్న కొడుకు సత్తయ్యకు చెందిన రూ. 2 లక్షల నగదు, అతని భార్యకు చెందిన 5 తులాల బంగారు ఆభరణాలు, మల్లయ్య కూతురుకు చెందిన 5 తులాల బంగారు ఆభరణాలు పూర్తిగా కాలిపోయాయి. అగ్ని ప్రమాదంలో మొత్తం రూ.4 లక్షల నగదు, 11 తులాల బంగారు ఆభరణాలతో పాటు బట్టలు, వివిధ ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే గ్రామస్తులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలు ఆర్పి వేశారు. కానీ అప్పటికే నష్టం జరిగిపోయింది.

డీ అడిక్షన్ సెంటర్‌ను పరిశీలించిన డీసీపీ



వైద్యులతో మాట్లాడుతున్న డీసీపీ

మంచిర్యాల అర్బన్, జూలై 16 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో గల డీఅడిక్షన్ సెంటర్‌ను డీసీపీ భాస్కర్ ఏసీపీ ప్రకాష్‌తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, ఆర్ఎంవో భీష్మా, డ్యూటీ వైద్యులతో మాట్లాడి ప్రభుత్వం మత్తు పదార్థాల నిర్మూలనకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కేంద్రం పనితీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని పోలీస్ అవుట్ పోస్టును పరిశీలించి 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సీసీ కెమెరాల నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు. పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

రాత్రివేళల్లో అకారణంగా బయట తిరిగితే కఠిన చర్యలు

రాత్రివేళ అకారణంగా బయట తిరిగితే కఠిన చర్యలు తీసుకొంటామని డీసీపీ భాస్కర్ అన్నారు. బెల్లంపల్లి చౌరస్తా, ఐబీ చౌరస్తాలో ఏసీపీ ప్రకాష్, సీఐ బన్సీలాల్, ఎస్సైలు మహేందర్, ప్రశాంత్, సనత్, హాజీపూర్ ఎస్సై సురేష్, సీసీసీ నస్పూర్ ఎస్సై సగుణాకర్‌లు స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి సోమవారం అర్ధరాత్రి ఆపరేషన్ చబుత్ర స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనవసరంగా బయట తిరుగుతున్న 54 మంది ద్విచక్ర వాహనదారులను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను బుక్ చేసినట్లు తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో పోకిరీలపై నిఘా పెట్టి రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని, పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. సీజ్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



పట్టుబడిన నిందితుడితో రైల్వే పోలీసులు

మంచిర్యాల అర్బన్, జూలై 16: రైలులో గంజాయి తరలిస్తున్న రామచంద్రస్వైన్ అనే వ్యక్తిని మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నామని జీఆర్‌పీ ఎస్సై సుధాకర్ తెలిపారు. మంగళవారం రైల్వే పోలీస్ స్టేషన్‌లో నిందితుడి వివరాలు వెల్లడించారు. నిందితుడు ఒడిస్సా రాష్ట్రానికి చెందినవాడని, విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఓ వ్యక్తి వద్ద రూ.6,08,500 విలువ గల 24 కేజీల గంజాయిని కొనుగోలు చేసి స్నేహితుడు బాలాజీ స్వైన్‌తో కలిసి నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో వస్తూ పోలీసులను చూసి మంచిర్యాలలో దిగాడని తెలిపారు. వేరే రైలు ఎక్కి సూరత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా రామచంద్ర స్వైన్‌ను పట్టుకున్నామని, అతని స్నేహితుడు పరారయ్యాడని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

ఎస్సీ కాలనీలోని సమస్యను పరిష్కరించాలి

లక్షెట్టిపేటరూరల్, జూలై 16: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఉత్కూరులోని ఎస్సీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని యూత్ నాయకుడు దర్శనాల నవీన్ పేర్కొన్నారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే దారిలో నీరు నిలుస్తున్న ప్రాంతంలో నిరసనతెలిపారు. నీరు నిలవడంతో డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారన్నారు. నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలన్నారు. యువకులు శ్రీధర్, వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గోరింటాకు సంబరాలు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 16: కమ్మ మహిళ సేవా సమితి ఆధ్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా మంగళవారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. భారతి, ఉమాదేవి, లక్ష్మీ, వసంత, వీరవేణి, కల్పనపాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ రహదారి కష్టాలు..

- ఏళ్లు గడచినా ఎడ్లబండి బాటే దిక్కు
- బురదమయంగా రోడ్డు
- పట్టించుకోని అధికారులు, నాయకులు



బురదమయమైన పెద్దగుడిపేట కు వెళ్లే రోడ్డు

భీమిని, జూలై 16: పెద్దగుడిపేట గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షాలకే బురదమయమై చిత్తడిగా మారుతోంది. వానాకాలం వచ్చిందంటే ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయి. మట్టి రోడ్డు బురదమయంగా మారడంతో నడవడం కూడా కష్టంగా మారింది. యేటా వర్షాకాలంలో ఇదే పరి స్థితి ఉంటుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో అనారోగ్యానికి గురైన సందర్భంలో రాత్రివేళల్లో ఆసుపత్రి తరలించ డానికి కష్టాలు పడుతున్నారు.

- ఎడ్ల బండ్లే దిక్కు...

గతేడాది గ్రామానికి చెందిన ఓ మహిళకు పురి టి నొప్పులు రాగా ఎడ్లబండిపై 3 కిలోమీటర్ల దూరం లోని చిన్నగుడిపేట ప్రధాన రహదారి పైకి తీసు కవచ్చి అక్కడి నుంచి అంబులెన్స్‌తో మంచిర్యాలకు తరలించారు. అత్యవసరంగా చికిత్స అవసరమైతే సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాల న్నా, గ్రామస్థులు నిత్యావసర సరకుల కోసం వెళ్లా లంటే ఎక్కడ జారి పడతామని భయపడుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చెడిపోతున్న వాహనాలు



మానెపల్లి సాయి

వర్షాకాలంలో దారి పొడవునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో పూర్తిగా బురదమయమైన రోడ్డ పై వెళ్తుంటే వాహనాలు చెడిపోతు న్నాయి. దీంతో ద్విచక్ర వాహనాలను ఇండ్ల వద్దనే ఉంచాల్సి వస్తుంది. రోడ్డు సౌకర్యం బాగా లేకపోవడంతో గ్రామానికి పిల్లను ఇవ్వడానికి జంకుతున్నారు. అధికారులు రహదారికి మరమ్మతు చేయించాలి.

అధికారులు స్పందించాలి



ఏటకారి రమేష్

గ్రామ సమీపంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్లా లంటేనే సమస్యగా మారింది. నాయకులు, అధికా రులు గ్రామంలో అంతర్గత, భీమిని వైపు వెళ్లే రోడ్లకు మరమ్మతు చేయించి తారు రోడ్డును చిన్నగుడిపేట వరకు పూర్తి చేస్తే సౌకర్యంగా ఉంటుంది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్య



అందుగులపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో రాజేశ్వర్, కన్నెపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జైపూర్, జూలై 16: అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు నాణ్యమైన విద్య లభిస్తుందని, పిల్లలను కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత పేర్కొన్నారు. మంగళవారం ఇందారం 1, 3 కేంద్రాల్లో అమ్మమాట-అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి బాలింతలు, మహిళలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా చూడాలని, అంగన్‌వాడీ కేంద్రం పిల్లలకు అమ్మ ఒడి లాంటిదని సూచించారు. ఆటాపాటలతో కూడిన నాణ్యమైన విద్య, శారీరక అభివృద్ధికి దోహద పడుతుందని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. నళిని, సౌజన్య, కళ్యాణి పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. ఆదిల్‌పేటలో అమ్మమాట- అంగన్‌వాడీబాట ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. సూపర్‌వైజర్‌లు సంధ్య, మౌనిక పాల్గొన్నారు.

కాసిపేట: ఈ నెల 20 వరకు జరిగే అమ్మమాట- అంగన్‌వాడీ బడిబాట విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. చింతగూడెం, దేవాపూర్‌లలో ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2 నుంచి 5 ఏండ్లలోపు వారందరు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. వీరికి ఆటా పాటలతో చదువు నేర్పించడంతో పాటు పౌష్టికాహా రం అందిస్తామన్నారు. పల్లవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లి: కన్నెపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం 4లో అమ్మమాట - అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. సూపర్‌వైజర్ ఇందిర, టీచర్లు పద్మ,సరిత, భీంబా యి, ఆయాలు,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

జన్నారం: అమ్మ మాట- అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని తిమ్మాపూర్‌లో నిర్వహించారు. ర్యాలీ నిర్వహిస్తూ 6 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. టీచర్ సంజీవరాణి, కార్యదర్శి లావణ్య, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

చెన్నూరు: సుబ్బరాంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట-బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా రమేష్



నియామక పత్రం అందుకుంటున్న రమేష్

మందమర్రిటౌన్, జూలై 16: కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా పాత బస్టాండ్‌కు చెందిన ఆకారం రమేష్ నియమి తులయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతమ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేయగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అంద జేశారు.

జైపూర్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన అకార రమేష్‌ను మండల కాంగ్రెస్ నాయకులు మంతెన లక్ష్మణ్, వెంకటేష్ సన్మానించారు.

గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

దండేపల్లి, జూలై 16: గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతిని అతని స్నేహితులు సన్మానించారు. దండేపల్లి ఉన్నత పాఠశాలలో 1997-98 వరకు పదో తరగతి చదువుకున్న బాల్య మిత్రులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



మందమర్రి, బెల్లంపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్

రామకృష్ణాపూర్, జూలై 16: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ జంగం కళ అన్నారు. మంగళవారం వన మహోత్సవంలో భాగంగా కుర్మపల్లి రోడ్‌లో కౌన్సిలర్ పనస రాజు ఆధ్వర్యంలో కమిషనర్ మురళీకృష్ణతో కలిసి మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ ప్రజలందరు వనమహోత్సవంలో భాగస్వాములు కావాలన్నారు. సత్యం, పుల్లూరు సుధాకర్, తిరుపతి, మల్లయ్య, ఓదెలు, రాజు, సతీష్, సత్తయ్య వార్డు ఆఫీసర్ భోజన్న, ఇంజనీర్ సంతోష్, టీఎంసీ శ్రీధర్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లించి ఫాగింగ్ చేశారు. కౌన్సిలర్ బానేష్‌సంగీత, ఇంజనీర్ సంతోష్, టీఎంసీ దుర్గయ్య, పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 19వ వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రజలందరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మున్సిపల్ డీఈ సునీత, టీఎంసీ రఘురాం,శ్యాం, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దండేపల్లి: మొక్కలు నాటి సంరక్షించాలని న్యాయవాది గంట నారాయణ, స్వామి వివేకనంద సేవ సంస్థ జిల్లా కార్యదర్శి ఇప్ప లచ్చయ్యలు పేర్కొన్నారు. కొండాపూర్‌లో స్వామి వివేకనంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గ్రంథాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా పలువురిని సన్మానించారు. మాజీ సర్పంచు శాంతయ్య, ఉప సర్పంచు రమేష్, మల్లిఖార్జున్, గంగారెడ్డి, మల్లేష్, పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

- ఐసీడీఎస్ సీడీపీవో ఇందిర
- మండల కేంద్రాల్లో ర్యాలీ
- తల్లిదండ్రులకు సిబ్బంది అవగాహన



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో ఇందిర

జైనూర్, జూలై 16: ఐదేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో ఇందిర అన్నారు. మండలంలోని జంగాం, సడక్‌గూడలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం పిల్లలు, గ్రామస్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇందిర మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు విద్యపై మక్కువ కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు పేరేంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కుంర శాంరావ్, అంగన్ వాడీ టీచర్లు శశికళ, ముద్రిక, బ్లాక్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: ఐదేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుపతమ్మ అన్నారు. మండల కేంద్రంతో పాటు గోలేటిలో మంగళవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడికి రాని పిల్లలను తప్పకుండా చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బాలమ్మ, చంద్రకళ, సంధ్యారాణి, స్వర్ణలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: బారెగూడ, బెజ్జూరు గ్రామాల్లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట, అంగన్‌వాడీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలను ఖచ్చితంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కరుణ, అంగన్‌వాడీ టీచర్లు సత్యశ్రీ, చిన్నక్క, సునీత, సరిత, వినోద, మాజీ ఎంపీటీసీ పర్వీన్‌సుల్తానా, నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: మండలంలోని బాబాసాగర్, కర్జవెల్లి, రన్‌వెల్లి, బాలాజీఅనుకోడ, లంబాడీహెట్టి, బాబాపూర్ తదితర గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట- అంగన్‌వాడీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయిదేళ్ల లోపు పిల్లలను ఖచ్చితంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లితండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, జయ, మంగళ, వీణ, మాధవి, మధుర, కార్యదర్శులు శంకర్, హరిప్రసాద్, విజయ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండలంలోని అయినం, ఇట్యాల గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట, అంగన్‌వాడీబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలను ఖచ్చితంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, సమీన, శారద, రాజేశ్వరి, సుగుణ పాల్గొన్నారు.

కౌటాల: మండలం కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జీజాబాయి, అనిత, జీజాబాయి, సుజాత, విజయ, రమాదేవి, సరోజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అమ్మమాట, అంగన్‌వాడీబాట కార్యక్రమం ఎంపీడీవో సత్యనారాయణ ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తుందని, కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బెజ్జూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు



కౌటాలలో..

కొండచిలువ కలకలం



చెట్టుకు చుట్టుకున్న కొండ చిలువ

బెజ్జూరు, జూలై 16: బెజ్జూరు మండలం మాణిక్యదేవార అటవీ ప్రాంతంలో మంగళవారం కొండ చిలువ కనిపించింది. పది అడుగులకు పైగా పొడువైన కొండచిలువ చెట్టు ఎక్కుతుండగా అటుగా వెళ్లిన యువకులు గుర్తించారు. కొండచిలువ చెట్టుకు చుట్టుకున్న విషయం వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారింది.

24వేల ఎకరాల్లో పత్తి సాగు



రెబ్బెనలో సాగు చేస్తున్న పత్తి పంట

రెబ్బెన, జూలై 16: మండలంలో ఈ ఏడాది వానాకాలంలో పత్తి పంట వైపే రైతులు మొగ్గు చూపారు. మండల వ్యాప్తంగా 8,292 మంది రైతులు సుమారు 24వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ వానాకాలంలో 2 వేల ఎకరాల్లో అదనంగా పత్తి పంట వేశారు. ఎకరాకు 7 నుంచి 10 క్వింటాళ్లపైచిలుకు దిగుబడి వస్తోందని రైతులు ఆశతో ఉన్నారు. కందులు, నువ్వులు, పెసర, మినుములు పంటలు పండిస్తే ఎకరాకు దిగుబడి 2 క్వింటాళ్లు కూడా రావడం లేదని, దీంతో తాము పెట్టిన పెట్టుబడులు కూడా పొందడం కష్టంగా మారిందని రైతులు చెబుతున్నారు. రైతులు పత్తి పంటతో పాటు ఆహార ధాన్యాలు పండించాలని ప్రభుత్వం, అధికారులు ఎంతో ప్రచారం చేశారు. కాగా రైతులు పత్తివైపే మొగ్గు చూపుతున్నారు. మండలంలో పది రోజులుగా పత్తికి అవసరమైన వర్షం పడుతుండడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే పత్తి పంట సాగుకు విత్తనాలు నాటారు. పలు చోట్ల మొలకలు రావడంతో ఎరువులు వేసేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. అధికారులు పంట మార్పిడి చేయడం వల్ల భూసారం దెబ్బతినదని చెబుతున్నా రైతులు మాత్రం పత్తినే సాగు చేస్తున్నారు.

ఇతర పంటలు పండవు..



ఇక్కడున్న భూములు కేవలం వర్షాధార పంటలు మాత్రమే పండుతాయి. పత్తికి మూడు దఫాలుగా ఎరువులు, మందుల అవసరం ఉంటుంది. పంట చేతికొచ్చిన తర్వాత అమ్మకానికి సైతం ఇబ్బంది ఉం డదు. అంతర్ పంటలుగా కందులు, మినుములు సాగు చేస్తున్నాం.

- అజ్మీర గోపాల్, కైరిగూడ

పంట మార్పిడి చేయాలి..



రైతులు తమ భూముల్లో పంట మార్పిడి చేయాలి. దీన్ని శాస్త్రవేత్తలు సైతం నిర్ధారించారు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. పత్తికి బదులు ఇతర ఆహార పంటలు వేయాలని పదే పదే చెబుతున్నాం. రైతు సదస్సుల్లో కూడా వివరిస్తున్నాం.

-ఎం మంజుల, ఏవో

పాఠశాలలో గొడవపై అధికారుల విచారణ

ఆసిఫాబాద్, జూలై 16: మండలంలోని సాలెగూడ పాఠశాలలో సోమవారం జరిగిన సంఘటన నేపథ్యంలో జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు, ఎంఈఓ మనుకుమార్‌తో కలిసి మంగళవారం విచారణ చేపట్టా రు. అంతకు ముందు ప్రధానోపాధ్యాయుడు అనంతరావు, ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయుడు తిరుపతిలను వేర్వేరుగా జరిగిన సంఘటనపై విచారణ జరిపారు. విచారణకు ఉన్నతాధికారలు వచ్చారని తెలియడంతో అక్కడికి వచ్చిన గ్రామస్థులు వారితో వాగ్వాదానికి దిగారు. అధికారులు గ్రామస్థులకు సర్దిచెప్పడంతో పాటు మరో సారి ఇటువంటి గొడవలు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో కొంత మందితో మొబైల్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మరో సారి ఇలాంటివి జరుగొద్దని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు సన్మానం

వాంకిడి, జూలై 16: వాంకిడి మండల కేంద్రంలోని గ్రామీణబ్యాంకులో పని చేసి బదిలీపై వెళ్తున్న మేనేజర్ విష్ణువర్ధన్‌ను మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రుణాల మంజూరులో ఐకేపీ సిబ్బందికి సహకరిస్తూ రుణాల రికవరీలోనూ ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మేనేజర్ కృష్ణ, సీసీలు విఠల్, గోపాల్‌రావు, భీంరావు, శ్యాంరావు, కవిత, సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

దహెగాం, జూలై 16: ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వానాకాలం సాగు చేసే పంటల్లో ఎరువుల వాడకాన్ని రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పంటల సాగులో మెలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. పంటలకు చీడపీడలు సోకితే అధికారులను సంప్రదించాలని చెప్పారు. అధికారుల సూచన మేరకు మందులు పిచికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు ఆనంద్, దీపక్, వంశీకృష్ణ, లక్ష్మి, సుస్మిత పాల్గొన్నారు.

భోజనంలో మెనూ పాటించాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్ రూరల్, జూలై 16: జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో గల కేజీబీవీ విద్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, మూత్రశాలలు, తరగతి గదులు, భోజన శాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాలయంలో బాలికలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల శుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. విద్యార్థినుల ఆరోగ్య స్థితి గతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, భోజనంలో తాజా కూరగాయలతో చేసిన ఆహారాన్ని అందించాలని సూచించారు. నాణ్యమైన విద్యాబోధన చేయాలని దెలిపారు.. ఆయన వెంట డీఈవో అశోక్, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, ఎస్‌వో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

రెబ్బెన: ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నా యని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. విష జ్వరాలు సోకితే మందులను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



రా..రమ్మని

పులి రాక కోసం అంతా సిద్ధం చేశారు... యేటా చుట్టపు చూపుగా వస్తున్న పులి ఈసారి ఆవాసం ఏర్పరుచుకునేలా చర్యలు చేపట్టారు... అటవీ ప్రాంతంలోని గ్రామాలను తరలించి గడ్డి క్షేత్రాలు ఏర్పాటుచేశారు... వేటకు వీలుగా శాకాహార జంతువుల సంఖ్యను పెంచారు... నాలుగు నెలల మేటింగ్ సమయంలో కవ్వాల్ అరణ్యంలోకి వచ్చే పులి ఇక్కడే ఆవాసం ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు.

- కవ్వాల్‌లో పులి ఆవాసం ఏర్పరుచుకునేలా ఏర్పాట్లు
- అడపాదడపా వచ్చి వెళుతున్న పులి
- గ్రామాలు తరలించిన ప్రాంతంలో గడ్డి క్షేత్రాలు
- జూలై నుంచి అక్టోబర్ వరకు మేటింగ్ టైం





మల్యాల అటవీ ప్రాంతంలో 2015లో లభ్యమైన పులి అడుగు

జన్నారం, జూలై 16: పులుల సంరక్షణ కేంద్రంగా కవ్వాలను ఏర్పాటు చేసిన నాటి నుంచి పులి వచ్చి వెళ్తుందే తప్ప ఆవాసం ఏర్పర్చుకోవడం లేదు. కవ్వాల టైగర్ జోన్‌లో అడవి కోర్ ఏరియా 893 స్క్వేర్ కిలో మీటర్లు ఉంది. బఫర్ ఏరియా 1123 స్క్వేర్ కిలోమీటర్లుగా ఏర్పాటు చేసి అడవిని అభివృద్ధి చేస్తున్నారు. కవ్వాల అభయారణ్యాన్ని దేశంలో 44వ పులుల సంరక్షణ కేంద్రంగా ఏర్పాటు చేసి పులి రాక కోసం అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. అయితే ఇప్ప టి వరకు పులి అతిథిగా వచ్చి వెళ్లిపోతుందే తప్ప ఆవాసం ఏర్పర్చు కోవడం లేదు. పులి ఆవాసానికి అధికారులు పలు ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామాల తరలింపు ప్రాంతాల్లో గడ్డి క్షేత్రాలు

కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం, ఖానాపూర్ డివిజన్‌లలోని దట్ట మైన అటవీ ప్రాంతంలోని మైసంపేట, రాంపూర్‌తోపాటు జన్నారం డివిజన్‌లోని అల్లినగర్, దొంగపల్లి, మల్యాల గ్రామాలను మొట్టమొదటి సారిగా తరలించాలని ప్రతిపాదించారు. ఈ అటవీ ప్రాంతంలో గ్రామాలను తరలిస్తే అలజడి తగ్గడమే కాకుండా శాకాహారం, మాంసాహార జంతువులు స్వేచ్ఛగా తిరుగుతాయని పులికి వేటాడం తేలిక అవుతుందని భావించారు. ఈ క్రమంలో ఖానాపూర్ అటవీ డివిజన్‌లోని మైసంపేట, రాంపూర్ గ్రామాలను కడెం మండలంలోని కొత్తమద్దిపడక, లక్ష్మీసాగర్ గ్రామాల బఫర్ ఏరియాలోకి మైసంపేట, రాంపూర్ గ్రామాలను ప్రయోగాత్మకంగా తరలించారు. దీంతో ఈ గ్రామాల్లో ఉన్న ఇండ్లను కూల్చివేసి ఆ ప్రాంతాల్లో గడ్డి క్షేత్రా లను పెంచడం మొదలుపెట్టారు. ఈ సారి వచ్చే పులి ఈ ప్రాంతంలో ఉండేందుకు సుస్థిర ఆవాసం ఏర్పడుతుందని అటవీ అధికారులు ఆశాభావంతో ఉన్నారు.

ఈ సారైనా పులి వచ్చేనా

2012లో కవ్వాల టైగర్ జోన్‌గా ఏర్పడిన తర్వాత జన్నారం డివిజన్ లోని మల్యాల అటవీ ప్రాంతంలో పులి అడుగు లభ్యమైంది. దీంతో కవ్వాలకు పులి వచ్చిందని గుర్తించే లోపే పులి ఇక్కడి నుంచి నిర్మల్, ఖానాపూర్ డివిజన్‌లలో తిరుగుతూ వెళ్లిపోయింది. అనంతరం మేటింగ్ సమయం(పునరుత్పత్తి)లో అడపదడపా పులి వచ్చి వెళుతుం దే తప్ప ఆవాసం ఏర్పర్చుకోలేదు. పునరుత్పత్తి సమయం జూలై నుంచి అక్టోబర్ వరకు భావిస్తారు. ఈ సారి వచ్చే పులి అయినా ఆవాసం ఏర్పర్చు కుంటుందా అనేది వేచిచూడాలి.

పులి వస్తే గ్రామాల తరలింపు వేగవంతం

కవ్వాల టైగర్‌జోన్‌లో ఈ సారి మేటింగ్ (పునరుత్పత్తి) సమయంలో పులి వచ్చి స్థిర ఆవాసం ఏర్పర్చుకుంటే జన్నారం డివిజన్‌లోని మరో మూడు గ్రామాలైన మల్యాల, అల్లినగర్, దొంగపెల్లి గ్రామాలను తరలించే ప్రక్రియ వేగవంతం అవుతుందని అధికారులు అంటున్నారు. గ్రామాల పరిసరాల్లో వచ్చే పులి కూడా స్థిర ఆవాసం ఏర్ప ర్చుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయని, అందుకే ఈ మూడు గ్రామాలు తరలించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఖానాపూర్ డివిజన్‌లోని రెండు గ్రామాలు తరలింపు ప్రక్రియ ముగిసిన్పటికీ ఈసారి పులి అడుగుతో మరో మూడు గ్రామాల తరలింపు ప్రక్రియ సులభమయ్యే అవకాశాలున్నాయి.

అడవిలోకి అన్ని బంద్

కవ్వాల టైగర్ జోన్‌లో జూలై నెల నుంచి అక్టోబర్ వరకు జంతువుల పునరుత్పత్తి సమయంగా భావిస్తారు. అందుకే అడవిలో ఎలాంటి అలజడి ఉండకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. అటవీ టూరిజం వాహనాలను సైతం అనుమతించేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టారు. అడవిలో ఎలాంటి అలజడి ఉండకుంటే కవ్వాల సరిహద్దు టైగర్ ప్రాజెక్టులైన తిప్పేశ్వర్, తాడోబా ప్రాజెక్టుల నుంచి పులులు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. చెట్లు పెరగడం అటవీ మొత్తం పచ్చదనంతో అలుముకుంటే ఎవరి కంట పడకుండా పులి కవ్వాలలో ప్రవేశించే అవకాశాలు అధికంగా ఉంటాయి.

పులి రాక కోసం ఏర్పాట్లు

కవ్వాల టైగర్ జోన్ సరిహద్దు ప్రాంతాలైన ఆదిలాబాద్ సరిహద్దు ప్రాంతమైన తిప్పేశ్వర్ టైగర్ ప్రాజెక్టు, కాగజ్‌నగర్ సరిహద్దు ప్రాంతమైన తాడోబా టైగర్ ప్రాజెక్టుల్లో పులుల సంఖ్య అధికమైంది. అడపాదడపా కవ్వాల టైగర్‌జోన్‌లోకి ఈ ప్రాజెక్టుల నుంచి పులులు వస్తుంటాయి. తిప్పేశ్వర్ నుంచి వచ్చే పులులు ఆదిలాబాద్, నేరడిగొండ, నిర్మల్, ఖానాపూర్ ప్రాంతాలకు వస్తాయి. తాడోబా నుంచి వచ్చే పులులు కాగజ్‌నగర్, మంచిర్యాల ప్రాంతం గుండా వస్తుంటాయి. పులులు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి అలజడి ఉండకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే యానిమల్ ట్రాకర్స్‌ను అటవీశాఖ అప్రమత్తం చేసింది.

కవ్వాల టైగర్ జోన్‌లో మూడు పులులు

కవ్వాల టైగర్ జోన్‌ను కోర్ ఏరియా, బఫర్ ఏరియాలుగా విభజించారు. బఫర్ ఏరియా అయిన కాగజ్‌నగర్ ప్రాంతంలో ఇప్పటికే రెండు మగ, ఒక ఆడపులి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఏదేమైనా ఈ సారైనా పులి వచ్చి స్థిర ఆవాసం ఏర్పర్చుకుంటుందనే ఆశతో అధికారులు ఎదురు చూస్తున్నారు.



మైసంపేట గ్రామాన్ని తొలగించి గడ్డి క్షేత్రాల అభివృద్ధి

సెల్లార్లను ఖాళీ చేయించేదెప్పుడు..?

- నోటీసుల జారీకే అధికారులు పరిమితం
- ఎమ్మెల్యే ఆదేశించినా స్పందన కరువు
- చర్యలు తీసుకోకుండా మధ్యవర్తిత్వం
- పార్కింగ్‌కు స్థలం లేక వాహనదారుల ఇబ్బందులు



సెల్లార్‌లో ఏర్పాటు చేసిన షాపు

మంచిర్యాల, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపాలిటీలో బహుళ అంతస్తుల భవనాల సెల్లార్‌లను కిరాయికి ఇవ్వడంతో పార్కింగ్ సమస్య తలెత్తుతోంది. మున్సిపల్ నిబంధనల ప్రకారం సెల్లార్లను పార్కింగ్ కోసం వదిలివేయాలి. కానీ సెల్లార్‌లలో షాపింగ్ మాల్స్ ఇతర వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో వాహనాలు రోడ్ల పక్కన పార్క్ చేయాల్సి వస్తోంది. మార్కెట్ రోడ్డు, వెంకటేశ్వర టాకీస్ రోడ్డు, వాటర్ ట్యాంక్ ఏరియా, గంగారెడ్డి రోడ్డులో సెల్లార్లను వ్యాపార నిమిత్తం ఉపయోగిస్తున్నారు. సెల్లార్లను కిరాయి లకు ఇస్తూ సంపాదిస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. కూరగాయల మార్కెట్ సమీపంలోని పాత మటన్ మార్కెట్ కాంప్లెక్స్‌లో నిర్మించిన భవనం సెల్లార్‌లో పార్కింగ్ ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. భవన నిర్మాణం పూర్తయిన్నాసెల్లార్ ఖాళీగా ఉంది. సెల్లార్‌ను పార్కింగ్ కోసం వినియోగిస్తే మార్కెట్ ఏరియాలో వాహనాల రద్దీ తగ్గి, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

సెంట్రల్ పార్కింగ్‌తో ఇరుకుగా మారిన రోడ్లు...

ట్రాఫిక్ పోలీసులు మార్కెట్ రోడ్డులో సెంట్రల్ పార్కింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఇటు సెంట్రల్ పార్కింగ్, రోడ్ల పక్కనే చిరువ్యాపారులు బండ్లను ఏర్పాటుతో పరిస్థితి అధ్వాన్నంగా తయారవుతోంది. సెంట్రల్ పార్కింగ్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్‌లలో పనిచేసే వారి వాహనాలే ఉంటున్నాయి. ఒక్కో మాల్‌లో 60 మంది వరకు పని చేస్తుంటారు. వీరిలో 50 మందికిపైగా తమ వాహనాలు సెంట్రల్ పార్కింగ్‌లో నిలుపుతున్నారు. ప్రజలు తమ వాహనాలను పార్క్ చేసేందుకు స్థలం ఉండటంలేదు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్...

సెల్లార్లలో షాపులను ఖాళీ చేసి, పార్కింగ్ కోసం వినియోగించాలని మున్సిపల్ కౌన్సిల్‌లో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఆదేశించారు. అధికారులు సెల్లార్ షాపులకు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. నెల రోజులు గడుస్తున్నా ఖాళీ చేయకపోగా, షాపులు కొనసాగేలా కొందరు మధ్యవర్తిత్వం నెరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సెల్లార్‌ల యజమానుల నుంచి రూ.20 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు.

నేడు తొలి ఏకాదశి

నస్పూర్, జూలై 16: విష్ణుమూర్తి యోగ నిద్రలోకి వెళ్ళే సందర్భ సమయమే తొలి ఏకాదశిగా పాటిస్తారు. తొలి ఏకాదశి నాడు ఉపవాసం రాత్రి జాగారం చేసి మర్నాడు ద్వాదశి నాటి ఉదయం పూజా కార్యక్రమం అనంతరం భోజనం చేస్తే మంచిదని భక్తులు నమ్ముతారు. యోగ నిద్రకు వెళ్ళిన విష్ణువు నాలుగు నెలల అనంతరం కార్తీక మాసం శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడని పురాణాలు పేర్కొంటున్నాయి. చాతుర్మాస్య మంటే ఆషాఢ మాస శుక్ల ఏకాదశి కార్తీక శుక్ల ఏకాదశి వరకు నాలుగు నెలల సమయం. ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వీయుజ నాలుగు నెలల కాలాన్ని పవిత్రంగా పరిగణించి చాతుర్మాస్య దీక్ష చేస్తారు. బుధవారం తొలి ఏకాదశి పూజలకు ప్రజలు సిద్ధమయ్యారు. చాతుర్మాస్య వ్రతం మునులు, పీఠాధిపతులు పాటిస్తారు. కొందరు రెండు నెలల కాలమే దీక్ష చేపట్టి అర్థ చాతుర్మాస్య దీక్షగా భావిస్తారు. వ్రతం ఆచరణలో స్త్రీ, పురుష బేధాలు లేవు. అందరూ దీక్షను చేపట్టవచ్చు.

ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థినులు

మందమర్రిరూరల్, జూలై 16 : ఆదర్శ పాఠశాలలోని 16 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి మంగళవారం తెలిపారు. అభినయ, అక్షిత, కీర్తన, నక్షిత, సాయిప్రసన్న, సమత, శివానీ, స్నేహిత, స్ఫూర్తిప్రియ, వర్షిత, స్పందన, శరణ్య, వైష్ణవి, సాయివైష్ణవి, సంకీర్తన, రమాదేవిలు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి డిగ్రీలో ప్రతి సంవత్సరం రూ.10 వేలు, పీజీలో రూ. 20 వేలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

నేడు కట్ట పోచమ్మ బోనాలు



సమావేశంలో మాట్లాడుతున్న నల్ల శంకర్

మంచిర్యాల అర్బన్, జూలై 16: జిల్లా కేంద్రంలోని హమాలీవాడలో కట్ట పోచమ్మ బోనాల జాతరను బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్, కౌన్సిలర్ నల్ల శంకర్ తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలయ పునర్నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వేడుకల్లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు-సురేఖ పాల్గొంటారన్నారు. పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు ఉస్కమల్ల శంకర్, ఈసంపల్లి శ్రీను, నాగరాజు, సురేష్, చంటక్క, సాంబలక్ష్మి, లింగాల మల్లేష్, జెట్టి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ పోరుబాటను విజయవంతం చేయండి

మంచిర్యాల అర్బన్, జూలై 16: పట్టణంలోని ఐబీ కేంద్రం నుంచి లక్షెట్టిపేట ఉత్కూర్ చౌరస్తా వరకు బీసీల డిమాండ్ల సాధనకై జాతీయ బీసీ హక్కుల పోరాట సమితీ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20వ తేదీల్లో నిర్వహించనున్న పోరుబాటను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. 40 యేండ్లుగా బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పోరాటాలు చేస్తున్నా కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌లు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు చంద్రమౌళి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు, గ్రామస్థులు

భీమిని, జూలై 16: పోడు భూముల్లో సాగు చేస్తున్న ప్రతీ ఒక్కరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ బికర్ణదాస్‌కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఖర్జీభీంపూర్‌లో సర్వే నంబరు 312 లో గ్రామానికి చెందిన ఎస్టీ కులస్తులు కొన్నేళ్ళుగా పోడు సాగు చేస్తున్నార న్నారు. భూముల్లో రాజకీయ అండ దండలతో వేరే మండలానికి చెందిన ఆరుగురికి భూములు చూపెట్టి గ్రామంలో గొడవలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన 23 మందికి పోడు పట్టాలు అందించాలన్నారు. బాపురావు, సుగుణ, మొండక్క, పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

దండేపల్లి,జూలై 16 : మండల కేంద్రానికి చెందిన చౌటపల్లి లచ్చవ్వ అనే వృద్ధురాలుకు గుండె ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. రక్తం అవసరం ఉందని వైద్యులు సూచించారు. దండేపల్లికి చెందిన గరిగే మురళీ, తోట ఉదయ్, ఆరిగెల సత్యనారాయణ, బొమ్మెన గోపి, గంగాధర్, ఎండిరఫిక్‌లు కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లి మంగళవారం రక్తదానం చేశారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అనిత

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 16: జిల్లాలో సీజనల్ వ్యాధులు, కీటకజనిత వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనిత అన్నారు. మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రత్యేక వైద్య నిపుణులు, ఎండీ ఫిజిషియన్‌లు, 23 ఆసుపత్రుల వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే జ్వర బాధితుల వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేసి రోజు వివరాలను జిల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు. డెంగ్యూపై తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై ప్రజలకు వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులు, టీ డయాగ్నస్టిక్ హబ్‌లలో ఎలీసా పరీక్ష నిర్వహించిన తర్వాతనే డెంగ్యూగా నిర్ధారణ చేయాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉండాల్సిన పరికరాలు, సౌకర్యాలు కల్పించడంతోపాటు నిబంధనలు పాటించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయమని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, డీడీఎం ప్రవళిక, పాల్గొన్నారు.

చెన్నూరు: పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంతవెంకటనర్సయ్య ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కూలర్లు, కుండలు, టైర్లలో ఉన్న నీటిని పారబోయాలన్నారు. వార్డు ఆఫీసర్ శశిరేఖ, ఆర్పీ సుధారాణి, టీఎంసీ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వేమనపల్లి: ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేష్ పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో డెంగ్యూ జ్వరాలు ఎక్కువగా వ్యాపిస్తాయని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కమ్యూనిటీ ఆరోగ్య అధికారి రాజారెడ్డి, సూపర్‌వైజర్ అపరంజి, స్టాఫ్‌నర్సు శ్రీవాణి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నేడు మొహర్రం



పీరీలతో ఊరేగింపు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 16: మొహర్రం పండుగకు ముస్లింలు ఏర్పాట్లు పూర్తిచేశారు. బుధవారం పీరీలను ఊరేగింపుగా తీసుకు వెళతారు. మతసామరస్యాలకు అతీతంగా పిల్లాపాపలతో హాజరై బత్తీసలు, కుడుకలు, మర్మరాల దండలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

జన్నారం: మండలంలోని కామన్‌పల్లి, జన్నారం, రేండ్లగూడ, కలమడుగు గ్రామాల్లో మంగళవారం మొహర్రం పండగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో పీరీలతో ఊరేగింపు నిర్వహించారు. పీరీలు ఇండ్ల వద్దకు రాగా ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు.

హైటెక్‌సిటీలో గతుకుల రోడ్లు



మంచిర్యాల అర్బన్, జూలై 16: జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో రోడ్లు గుంతలు, గుంతలుగా మారి అధ్వానంగా మారాయి. వర్షం నీరంతా గుంతల్లో చేరి దుర్గంధాన్ని వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని, రోడ్లపై నీరు నిల్వకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

దండేపల్లి, జూలై 16: ఒక సీసీ కెమెర వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్థులను సులభంగా పట్టుకోవచ్చని ఎస్సై ఉదయ్‌కిరణ్ అన్నారు. దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాల వ్యాపారస్థులు, నాయకులు, ప్రజలతో మంగళవారం సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.









